# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | మంగళవారం-23- డిసెంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 205 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## చేనేత చీరలు కొనుగోలు చేయాలి

- నేతన్నలను ప్రోత్సహించండిమంత్రి సీతక్క
- అబిడ్స్ లోని టీజీఎస్సీఓ షాప్‌ను సందర్శించి..
- చీరలను కొనుగోలు మేడారం జాతరలో స్టాల్ ఏర్పాటు చేయాలని సూచన

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

అబిడ్స్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంస్థ (టీజీఎస్సీఓ) షాప్‌ను మంత్రి సీతక్క సోమవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మంత్రి సీతక్కకు స్వాగతం పలికి, షాప్‌లోని వివిధ విభాగాలను వివరించారు. షాప్‌లో ప్రదర్శనకు ఉంచిన చేనేత కార్మికులు నేసిన చీరలను పరిశీలించిన మంత్రి సీతక్క, వాటి నాణ్యత, రంగులు, డిజైన్లపై ప్రశంసలు కురిపించారు. అనంతరం కొన్ని చేనేత చీరలను స్వయంగా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, టీజీఎస్సీఓ షాప్‌కు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చేనేత కార్మికులు ఎంతో కష్టపడి, నైపుణ్యంతో, తరతరాలుగా వచ్చిన అనుభవాన్ని ఉపయోగించి అద్భుతమైన డిజైన్లతో చీరలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ లభిస్తున్న చీరలు సంప్రదాయానికి

మిగతా 2లో





## జల వివాదాలపై అసెంబ్లీలో విస్తృత చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

- జల హక్కులు–సాగునీటి ప్రాజెక్టులపై సభలో సమగ్ర చర్చ
- కృష్ణా–గోదావరి జలాల పంపిణీపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం
- డిసెంబర్ 29 నుంచి నాలుగు రోజులు శీతాకాల అసెంబ్లీ సమావేశాలు
- ప్రజాప్రతినిధుల కరదీపికను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

జల వివాదాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో విస్తృత చర్చ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాలపై బీఆర్‌ఎస్ చేస్తున్న ప్రచారాన్ని శాసనసభ వేదికగా ఎండగట్టాలని సహచర మంత్రులకు సూచించారు. బీఆర్‌ఎస్ అధినేత, విపక్ష నేత కేసీఆర్ తాజాగా విలేకరుల సమావేశం నిర్వహించి రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సాగునీటి రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని, కృష్ణా జలాలపై హక్కులను రాబట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

మిగతా 2లో

## కాళేశ్వరం కుంభకోణంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర విమర్శలు

- సాగునీటి రంగంలో కాంగ్రెస్ పనితీరును వివరించిన ఉత్తమ్
- కృష్ణా జలాల్లో తెలంగాణకు 71 శాతం హక్కు కోరిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కూలిన చెక్‌డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

''వారే డిజైన్ చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి పాలనలోనే కూలింది. రూ.80 లక్షల కోట్ల అప్పు నిరుపయోగమైంది. తలదించుకోకుండా దాని గురించే మాట్లాడుతున్నారు. కేసీఆర్, హరీశ్‌రావు మాపై నిందలు వేస్తున్నారు'' అంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన సచివాలయంలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'కూలిపోయిన ప్రాజెక్టులు కట్టిన భారాస నాయకులు.. సాగునీటి ప్రా



జెక్టుల గురించి మాకు చెబుతారా. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే రాష్ట్రంలో సాగునీరు అందుతోంది.

మిగతా 2లో



## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రయాణం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హైదరాబాద్ శీతాకాల విడిది ముగిసింది. సోమవారం హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి ఢిల్లీకి ప్రయాణం అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు

**17.651 శాతం డీఏకు ఆమోదం71,387 మంది ఉద్యోగులకు ప్రయోజనం**

**విద్యుత్ సంస్థలపై ప్రతి నెలా 9.39 కోట్ల అదనపు భారం**

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆమోదం తెలిపారు. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న ధరల సూచి ఆధారంగా ప్రతి సంవత్సరం జనవరి, జులై నెలలో డియర్ నెస్ అలవెన్స్ (డీఏ)/ డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) ను సక్షిస్తూ విడుదల చేస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 172025 నుంచి అమలయ్యేలా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు డివె / డిఆర్‌ను 17.651 శాతంగా ఖరారు చేశారు. తాజా ఉత్తర్వులతో విద్యుత్ సంస్థల పరిధిలోనికి 71,387 వేల మంది ఉద్యోగులు, ఆర్టిజెన్లు, పెన్షనర్లు లబ్ది పొందనున్నారు.పెంచిన



డీఏ ప్రకారం టీజీ ట్రాన్స్ కోలో 3,036మంది ఉద్యోగులకు, 3,769 మంది ఆర్టిజన్లకు, 2,446మంది పెన్షనర్లకు మొత్తంగా 9,251 మందికి లబ్ధి చేకూరనుంది.

మిగతా 2లో

## ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూభారతి పోర్టల్‌తో అనుసంధానంఒక్క క్లిక్‌తో రైతులకు పూర్తి భూసమాచారం
- ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ రూపకల్పన
- సీసీఎల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ



హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా వేగవంతంగా అందించడానికి రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే ప్లాట్ ఫామ్ దకు తీసుకువచ్చి భూభారతి పోర్టల్‌తో అనుసంధానం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే జనవరి నెలలో ఆధునీకరించిన ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాంపల్లిలోని సీసీఎల్ఎ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ విభాగాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ పరిపాలనకు కేంద్రమైన సిసిఎల్ఎ కార్యాలయం నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్‌కు ధీటుగా

మిగతా 2లో

## జనవరి 13న కైట్ ఫెస్టివల్

**సీఎస్ కె.రామకృష్ణా రావు ఏర్పాట్లపై సచివాలయంలో సక్ష సమావేశం**

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి నిర్వహించనున్న కైట్ ఫెస్టివల్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్‌కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని



సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షను సీఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్‌కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, హైడ్రా తరపున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# జల వివాదాలపై అసెంబ్లీలో విస్తృత చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో గతంలో జలాల వినియోగానికి సంబంధించి కేసీఆర్ చేసిన ప్రసంగాలు, వారి హయాంలో చేసిన నిర్ణయాలు, కేంద్రానికి రాసిన లేఖలు, కుదుర్చుకున్న ఒప్పందాలు, బీఆర్ఎస్ హ యాంలో తెలంగాణకు ఏ విధంగా అన్యాయం చేశారన్న అంశాలను సభకు వివరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. సీఎం రేవంత్ సోమవారం రాత్రి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో దాదాపు మూడున్నర గంటలపాటు మంత్రులతో సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అంశాలపై దిశానిర్దేశం చేశారు. వీటికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీ, కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న అనుమతులు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను సభలో చర్చకు పెట్టనున్నారు. సాగునీటి రంగం విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలతో రాష్ట్రానికి జరిగిన నష్టం వివరించడంతో పాటు బీఆర్ఎస్ చేస్తున్న అసత్యాల ను ఎండగట్టాలని నిర్ణయించారు. అవసరం అయితే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధం కావాలని కూడా సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

ఈ నెల 29న అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించాలని, ఆ తర్వాత జనవరి రెండో తేదీ నుంచి కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం నాలుగు రోజులు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, ఇటీవల ముగిసిన పంచాయ తీ ఎన్నికల ఫలితాల సరళి, ఇతర వర్తమాన రాజకీయ అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంపై సీఎం రేవంత్ సంతృప్తి వ్యక్తం చేశారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు మరికొంత కష్టపడితే సీట్లు పెరిగేవని, కొన్ని జిల్లాల్లో ఇబ్బంది ఎదుర్కొన్న విషయాన్ని, నియోజకవర్గాల వారీగా గెలుచుకున్న పంచాయతీలను మంత్రులకు ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో జరగనున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలని సూచించారు. జిల్లాల ఇన్‌చార్జి మంత్రు లే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు బాధ్య త చేపట్టాలని, మొత్తం జెడ్పీలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇక జీహెచ్ఎంసీలో శివారు మునిసిపాలిటీల విలీనం అనంతరం చేపట్టిన డివిజన్ల పునర్వ్యవస్థీకరణ తీరుతెన్నులను వివరించినట్లు తెలిసింది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించే అంశం అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయిద్దామని సీఎం చెప్పినట్టు సమాచారం.

గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో 292 పేజీల్లో గ్రామీణాభివృద్ధి సంస్థ రూపొందించిన ప్రజాప్రతినిధుల కరదీపికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం తన నివాసంలో విడుదల చేశారు. మంత్రులు సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, సంచాలకురాలు సృజన, టీజీఐఆర్డీ సీఈవో నిఖిల పాల్గొన్నారు. పంచాయతీరాజ్‌శాఖ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు ఈ ప్రతులను అందజేయనుంది.

# చేనేత చీరలు కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీకగా ఉండటంతో పాటు, ఆధునిక మహిళలకు కూడా నచ్చే విధంగా ఉన్నాయన్నారు.రాబోయే సమక్కసారలమ్మ జాతరలో భక్తులకు అందుబాటులో ఉండేలా చేనేత చీరలను విక్రయించాలని, అందుకోసం అక్కడ ఒక చిన్న స్టాల్ ఏర్పాటు చేయాలని టీజీఎస్కోను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆ ఉద్దేశంతోనే ఈ రోజు అబిడ్స్‌లోని టీజీఎస్కో షాప్‌ను సందర్శించామన్నారు.ఇక్కడి చీరలు తనకు ఎంతో నచ్చాయని, మంచి రంగులు, ఆకర్షణీయమైన డిజైన్లతో చేనేత వస్త్రాలకు నిజమైన గుర్తింపునిస్తున్నాయని మంత్రి సీతక్క అన్నారు. చేనేత కార్మికుల ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా వారి శ్రమకు, కష్టానికి గౌరవం ఇచ్చిన వారమవుతామని చెప్పారు. ప్రజలంతా టీజీఎస్కో వంటి ప్రభుత్వ ధ్యేయంతో నిర్వహిస్తున్న చేనేత వస్త్రాలయాలను సందర్శించి, పండుగలు, శుభకార్యాల సందర్భంలో ఇక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.



## వంగాలపల్లి ఉపసర్పంచ్‌గా అరూరి రవిచందర్



చిల్పూర్,డిసెంబర్22 (తెలంగాణ ముచ్చట్లు): చిల్పూర్ మండలంలోని వంగాలపల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా అరూరి రవిచందర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు, నాయకులు ఆయనకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అరూరి రవిచందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, సర్పంచ్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తూ పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు సమర్థంగా అమలయ్యేలా శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా మేనక సుధాకర్, పంచాయితీ కార్యదర్శి తండా రాంబాబు, వార్డు సభ్యులు, నాయకులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కుంభకోణంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం కింద ఐదేళ్లలో భారాస వినియోగించిన నీరు 7080 టీఎంసీలే. కానీ, హరీశ్‌రావు అతి తెలివితో గొప్పగా చేసినట్లు మాట్లాడుతున్నారు. ఘోర తప్పిదాన్ని సమర్థించుకుంటున్నారు. ఆయనను గోబెల్స్ హరీశ్‌రావు అని అనాలి. కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టు కట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే అతి పెద్ద కుంభకోణమని కాగ్ పేర్కొంది. పాలమూరురంగారెడ్డి, ఎస్సెల్బీసీ, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా భారాసను అడ్డుకున్నది ఎవరు? పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఇప్పటికీ పర్యావరణ అనుమతులు పూర్తిస్థాయిలో రాలేదు. కాలువల కోసం తట్టెడు మట్టి కూడా తీయలేదు. అయినా 90 శాతం పూర్తి చేశామని చెబుతున్నారు. ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? ప్రాజెక్టు చూద్దాం అన్నారు కదా.. ఎక్కడికైనా రావడానికి సిద్ధం. కొవిడ్ వల్ల సొరంగం తవ్వలేక పోయామని కారణాలు చెబుతున్నారు. కాళేశ్వరం మూడో టీఎంసీ టెండర్ ఎలా ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ అనుమతికి కేంద్రానికి రాసిన లేఖలో 90 టీఎంసీలకు అని స్పష్టంగా ఉంది. ఎక్కడా తక్కువ నీటిని అడగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో డిండికి రూ.1,800 కోట్లు మంజూరు చేశాం.

33 శాతం చాలు అనడానికి వాళ్లెవరు కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలే (33 శాతం) చాలని 2020, జనవరి 9న జరిగిన బోర్డు సమావేశంలో రాసిచ్చారు. అంతేకాదు ఏకంగా పదేళ్లపాటు అంగీకరించారు. అలా ఒప్పుకోవడానికి కేసీఆర్, హరీశ్‌రావు ఎవరు. ఈరోజు మాట్లాడటానికి వారికి హక్కు ఎక్కడ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 71 శాతం కృష్ణా జలాలు కావాలని కేంద్రానికి, ట్రైబ్యునల్‌కు రాశాం ' అని పేర్కొన్నారు.

కూలిన చెక్‌డ్యాంలపై విజిలెన్స్ విచారణ రైతులకు మేలు చేసే చెక్‌డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఉపేక్షించబోమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా గుంపుల, అడవి సోమన్‌పల్లి గ్రామాల్లో చెక్‌డ్యాంలు కూలిపోయిన సంఘటనపై విచారణకు విజిలెన్స్ శాఖను ఆదేశించారు.

# విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)



జెన్ కో విషయానికి వస్తే 6,913 మంది ఉద్యోగులకు 3,583 మంది ఆర్టిజన్లకు, 3,579 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. ఎస్పీడీసీఎల్ లో 11,957 మంది ఉద్యోగులకు 8,552 మంది ఆర్టిజన్లకు, 8,244 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. ఎన్పీడీసీఎల్ పరిధిలో 9,728 మంది ఉద్యోగులకు 3,465 మంది ఆర్టిజన్లకు, 6,115 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. మొత్తంగా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లు కలిపి 71,387 మందికి లబ్ది చేకూరనుంది.

# ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

(మొదటి పేజీ తరువాయి)



ఆఫీసును ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో మరోసారి కార్యాలయాన్ని తనిఖీ చేస్తానని, అప్పటివరకు కొంతమార్పు కనిపించాలని అన్నారు. వరుసగా విభాగాల వారీగా సక్షించడం కూడా జరుగుతుందని ఇందుకు సంబంధించి అధికారుల పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. దశాబ్దాల క్రితం ప్రభుత్వం వివిధ అవసరాల కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి భూ సేకరణ జరిపిందని, ఇప్పటికీ కొన్ని భూములు ప్రైవేటు వ్యక్తుల పేరు దే ఉన్నాయని ఇవన్నీ కూడా రికార్డులలో మార్చాలని, అలాగే అసైన్డ్ , భూధాన్ భూములపై సక్షతో పాటు కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగులపై విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఏ విభాగంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి, కోర్టు కేసులన్నింటిపై పూర్తిస్థాయి సక్ష నిర్వహిస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయాలు ఒకే మోడల్‌గా ఉండాలని ఇందుకు సంబంధించిన డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఒక్క క్లిక్‌తో రైతుకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా అదేవిధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్, నాలా ఆర్డర్లు, ఆర్వోఆర్ , గ్రామాల నక్షా, ఫీడ్ బ్యాక్ వంటి పూర్తి సమాచారం లభించేలా సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలతో అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్‌ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబో?తున్నామని తెలిపారు. ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. క్రయ విక్రయదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ ను రూపొందించే పక్రియను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థ ఆధునీకరణ చేసే ప్రతిపనిలో సామాన్యుని కోణం ఉండాలని ఎలాంటి లోపాలకు, తారుమారుకు ఆస్కారం లేకుండా సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరచాలని సూచించారు. సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ ఇన్‌ఛార్జి కార్యదర్శి మంధా మకరంద్. ఎన్.ఐ.సి. ఎస్.ఐ.ఓ ప్రసాద్, విజయ్‌మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 13న కైట్ ఫెస్టివల్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సక్షిస్తారని ఆయన తెలిపారు. సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం, ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.క్రాంతి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా పలు కార్యక్రమాలను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల 13 నుంచి 15 వరకు పరేడ్ గ్రౌండ్స్ లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నామని, ఇందులో దేశీవిదేశీ గాలిపటాల కళాకారులు పాల్గొంటారని చెప్పారు. అదేవిధంగా నగర పరిసర ప్రాంతాల్లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహించి సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా డ్రోన్ పైలట్లు పాల్గొనే డ్రోన్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహించనున్నట్లు, ఇది పండుగ వేడుకలకు ఆధునిక సాంకేతికతను జోడిస్తుందని వివరించారు. అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సంక్రాంతి వేడుకలను ప్రజలకు మరపురాని అనుభవంగా మార్చాలని సిఎస్ ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, మను చౌదరి, టిజి ఎస్పిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్, సమాచారశాఖ అదనపు సంచాలకులు డిఎస్ జగన్ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# గుర్రపు రీనా ప్రవీణ్ అనే నేను...!

## కరుణాపురం గ్రామ సర్పంచ్‌గా గుర్రపు రీనా ప్రవీణ్ ప్రమాణ స్వీకారం

ధర్మసాగర్,డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు): మండలంలోని కరుణాపురం గ్రామ సర్పంచ్‌గా గుర్రపు రీనా ప్రవీణ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్థులు, నాయకులు, సన్నిహితులు, బంధుమిత్రులు తరలివచ్చి శాలువాలు, పూల దండలతో ఘనంగా సన్మానించారు.ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ మాట్లాడుతూ "గుర్రపు రీనా ప్రవీణ్ అనే నేను కరుణాపురం గ్రామ ప్రజలు ఇచ్చిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, పారదర్శక పాలనతో పంచాయితీని ముందుకు తీసుకెళ్తాను. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తాను. మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలు అమలు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండదు. గ్రామ సమస్యల పరిష్కారానికి ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో సమన్వయంతో పనిచేస్తూ కరుణాపురాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి, నాయకులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## ఆర్ పి వి నేత చావా సుగుణమ్మకు ఘన నివాళి

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)**

అమరజీవి సిపిఐ సీనియర్ నేత చావా వెంకటేశ్వరరావు సతీమణి స్వతంత్ర సమరయోధురాలు చావా సుగుణ.90. అనారోగ్యంతో ఖమ్మంలోని కుమారుని నివాసంలో మరణించారు. భౌతిక దేహాన్ని స్వగ్రామమైన తిరుమలాయ పాలెం మండలం కొక్కిరేణిలోని స్వ గ్రామంలో సందర్శనార్థం ఉంచారు. విషయం తెలిసిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ. కొక్కిరేణిలోని సుగుణమ్మ. నివాసనికి వెళ్లి భౌతిక దేహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా. తెలంగాణ సాయుధ పోరాటంలో. అమర జీవి కామ్రేడ్ చావా వెంకటేశ్వర రావు అడుగుజాడల్లో నడిచారని అలాగే దళాలకు భోజన వసతి సౌకర్యాలు... అందించి తెలంగాణ ఉద్యమంలో కీలకంగ పాల్గొన్నారని.. ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు కుమారుడు చావా వేణు వారి కుటుంబ సభ్యులకు ఆర్పివి అధినేత ప్రాఘాడ సానుభూతిని. తెలియజేసినారు .రాజ్యాంగ పరిరక్షణ వేదిక తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు. సయ్యద్ సైదా. పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నజీరుద్దీన్.. అల్లాబకాష్. సుభాని తదితరులు నివాళులార్పించారు.



## ఉప్పల్ లో సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉప్పల్, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదివారం రాత్రి ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్‌తో అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వృద్ధులకు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై వారి సూచనలు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను సకాలంలోనే పరిష్కరిస్తామని పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, షేర్ నరసింహ రెడ్డి, నారాయణ గౌడ్, పాపి రెడ్డి, మోరే అంజి రెడ్డి, మందముల అంజి రెడ్డి, వీరేశం గుప్తా, లింగా రెడ్డి, సి.హెచ్. పురుషోత్తం రెడ్డి, వెంకటేశం, పి. జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## షైన్ హై స్కూల్ లో ఘనంగా మాథ్స్ డే సెలెబ్రేషన్స్....

- **ముఖ్య అతిథి గా భాగం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్...**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)**



సోమవారం స్థానిక షైన్ హై స్కూల్ లో మాథ్స్ డే సంబరాలు చాలా ఘనంగా జరిగాయి... చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు... వివిధ రకాల మాథ్స్ ప్రాజెక్ట్స్ చేసి అందరిని అబ్బుర పర్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన భాగం రాకేష్ మాట్లాడుతూ, పిల్లలు చేసిన ప్రాజెక్ట్ వర్క్స్ ని మెచ్చుకున్నారు. పిల్లల్ని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు... ఈ కార్యక్రమం లో భాగం సేవ ఫౌండేషన్ సభ్యులు రామిశెట్టి రవి, స్వర్ణాకర్,కరెస్పాండంట్ అన్వర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, గణితం భోదకులు నాగుల్ మీరా, శాంత, మల్లేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

## చంద్రపురి కాలనీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నాగారం, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**



నాగారం జీహెచ్ఎంసి పరిధి లోని చంద్రపురి కాలనీలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నాగారం జీహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, అన్నం రాజ్ సుమిత్ర సురేష్, చిన్నం రాజ్ సతీష్ గౌడ్, గణపురం కొండల్ రెడ్డి, దాసోహం నర్సింగ్ రావు, బద్రు నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# అభివృద్ధే శ్వాసగా పనిచేయండి

- **సిపిఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)**



అభివృద్ధే శ్వాసగా పనిచేస్తే .. ప్రజలే తరతరాలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం చింతకాని మండలం బస్వాపురం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారాణికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత గ్రామ వత్యే కాధికారిణి మానస నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాసాల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో పువ్వాడ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుంచి బస్వాపురం సిపిఐ కంచుకోట అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశానని దాంతో ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ తనను ఆదరిస్తారన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని బస్వాపురం గత ఇరవై ఏళ్లుగా సిపిఐ గెలుస్తోందని తిరిగి మరలా ఐదవసారీ సిపిఐ గెలవడం అభినందనీయమన్నారు. రాజకీయలకతీతంగా అభివృద్ధి చేసి ప్రజలతో మమేకం అవ్వాలని నూతన పాలక మండలికి సూచించారు. కేక్ కట్ చేసి నూతన పాలకమండలికి తినిపించారు. అనంతరం గ్రామస్థులు పువ్వాడను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపుడి రవి, పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నూతన సర్పంచ్ ఆవుల నర్సింహారావు, మాజీ ఎంపీపీ కన్నెబోయిన విజయమ్మ, మాజీ సర్పంచ్లు రాసాల సాంబలక్ష్మి, బొడ్డు సుగుణమ్మ కొండలరావు, ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు, వార్డు సభ్యులు, సిపిఐ శాఖ కార్యదర్శి బద్దల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# చక్రవర్తి సుపరిచితుడే... జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమించండి

- **సీపీఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు**
- **జర్నలిస్టు పురోగతివాద ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు అవసరం**
- **టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్–2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22(తెలంగాణ ముచ్చట్లు)**





జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఉద్యమాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఈ పోరాటంలో భవిష్యత్తులో కూడా తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్- 2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలు తమ నాయకులతో పువ్వాడ నాగేశ్వరరావును వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు కొత్తగా ఎన్నిక కాబడ్డ ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజె ఎఫ్ (హెచ్ 2843) జిల్లా నాయకత్వానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పురోగతివాద ఉద్యమాలు అత్యంత కీలకమని, సంఘటిత పోరాటాల ద్వారానే శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. వృత్తిలో భద్రత, అక్రెడిటేషన్, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు వంటి అంశాలను నిర్లక్ష్యం చేయరాదని, వీటిపై నిరంతరంగా ఉద్యమాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా బలంగా ఉంటేనే సమాజం సజావుగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పురోగతివాద దిశలో కార్యాచరణ రూపొందించి, అక్రెడిటేషన్, సంక్షేమ పథకాలు, వృత్తి భద్రత, ఇళ్ల స్థలాలు వంటి అంశాలపై క్రమబద్ధమైన ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. 'చక్రవర్తి సుపరిచితుడే' అంటూ పువ్వాడ నాగేశ్వరరావు వ్యక్తం చేసిన ఆత్మీయత తమకు మరింత ఉత్సాహం, ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తికి పూర్తి భరోసా ఇస్తూ, జర్నలిస్టుల హక్కుల పోరాటంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని పునరుద్ఘాటించారు. అవసరమైన ప్రతి వేదికపై జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తానని, భావజాల భేదాలు పక్కనపెట్టి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి సీపీఐ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక భేటీ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్- 2843) జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, సుదగాని కరుణాకర్, పొదిలాపు సంతోష్, ఎలుగోటి వెంకట్, గంటేల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మల్లెల శిల్పా, నాయిని స్వాతి, వంగ పుంగమ గౌడ్, చిన్నంశెట్టి రాంబాబు, మామిడాల వీరబాబు, షేక్ సోందుమియా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ భేటీ జర్నలిస్టు ఉద్యమాలకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్2843) నేతలు స్పష్టం చేశారు.

# బేతుపల్లిలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం.!

- **గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన.**
- **నూతన సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్.**

**సత్తుపల్లి, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**







సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు 12 మంది వార్డు సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ కార్యదర్శి కె. వెంకట జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జీపీ స్పెషల్ ఆఫీసర్ ఎన్. రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ముందుగా సర్పంచ్‌గా ఎన్నికైన దొడ్డా రాజేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఉపసర్పంచ్‌గా ఎన్నికైన చిట్టిమాది చెన్నకేశవులు, తదనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

ఈ సందర్భంగా సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ పాలకవర్గం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్, ఆరోగ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులుగా మొదటి వార్డు నుంచి పొదిలి మన్మదరావు, రెండో వార్డు నుంచి మామిళ్ళ వెంకటలక్ష్మి, మూడో వార్డు నుంచి కాకాని శ్రీనివాసరావు, నాలుగో వార్డు నుంచి మన్నేని సరిత, ఐదో వార్డు నుంచి అల్లిక సాంబశివరావు, ఆరవ వార్డు నుంచి పాలకొల్లు తాతారావు, ఏడో వార్డు నుంచి చెన్ను త్రివేణి, ఎనిమిదో వార్డు నుంచి చిట్టిమాది చెన్నకేశవులు, తొమ్మిదో వార్డు నుంచి కోలా కళావతి, పదో వార్డు నుంచి గండిపూడి రమేష్, పదకొండో వార్డు నుంచి గండిపూడి యశోద, పన్నెండో వార్డు నుంచి కుప్పాల ఉమ ఎన్నికయ్యారు.

అధికార పార్టీకి రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన దొడ్డా రాజేంద్ర ప్రసాద్ సర్పంచ్‌గా ఘన విజయం సాధించడంతో పాటు, ఆయనకు మద్దతుగా పోటీ చేసిన 12 వార్డుల అభ్యర్థులు కూడా గెలుపొందడం విశేషం. దీంతో బేతుపల్లి గ్రామ పంచాయతీపై నూతన పాలకవర్గం పూర్తి ఆధిపత్యం సాధించింది. ఈ ఫలితంతో గ్రామంలో కొత్త పాలనపై ప్రజల్లో ఆశలు, ఉత్సాహం వెల్లివిరుస్తున్నాయి.

# కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**15వ బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెదబాబు.**

**సత్తుపల్లి, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**



మాజీ కేంద్ర మంత్రి, దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతిని బిగంగారం గ్రామంలో 15వ బెటాలియన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెదబాబు కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కమాండెంట్ ఎన్. పెదబాబు మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి కేవలం రాజకీయ నాయకుడే కాకుండా కార్మికులు, నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి. సాధారణ కార్మికుడి స్థాయిల నుండి కేంద్ర మంత్రి స్థాయికి ఎదగడం ఆయన జీవితం ప్రత్యేకత అని, నేటి తరం నాయకులు, యువతకు స్ఫూర్తి అని అన్నారు. పేదలకు గృహాలు కల్పించడం, వేలాది మందికి విద్యను అందించడం వంటి ఆయన సేవలు మరువలేనివని, కార్మికుల హక్కుల కోసం చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని గుర్తు చేశారు. కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో చురుకుగా పాల్గొనడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కమాండెంట్ ఎన్. పెదబాబు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య, అసిస్టెంట్ కమాండెంట్ యస్. శ్రీధర్ రాజా, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొని కాకా వెంకటస్వామి కి శ్రద్ధాంజలి ఘటించారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

**మల్లాపూర్, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వి నగర్ కాలనీలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. కాలనీ వాసులు గుండెల్లి కొమరయ్య-యాదమ్మ దంపతుల ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి భక్తి, నియమ నిష్ఠలు సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెమలి రవి కుమార్‌తో పాటు స్థానిక నాయకులు అల్లాడి కృష్ణ యాదవ్, నెమలి శ్రవణ్, నాగరాజ్, మధు యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వెల్టూర్ గ్రామ సర్పంచ్‌గా అశోక్ ప్రమాణ స్వీకారం

**పెద్దమందడి,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా అశోక్ (చిట్టి) గురువారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కూడా తమ పదవులపై ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని నూతన సర్పంచ్ అశోక్‌ను ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వెల్టూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో పనిచేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పామిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**పెద్దమందడి,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):**





పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మధిర మంజుల శ్రీశైలం ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలంను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.
నూతన సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాచారంలో శ్రీనివాస టెక్స్టైల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి

**నాచారం, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)**





నాచారం మెయిన్ రోడ్‌లో శ్రీనివాస శర్మ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస టెక్స్టైల్స్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యాపార రంగంలో నిర్వాహకులు మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన శ్రీనివాస టెక్స్టైల్స్ విజయవంతంగా రాణించాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకుడు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ, నాచారం ప్రాంతంలోని పేదలు, వికలాంగులు, వృద్ధులు, పుట్టినరోజు వేడుకలు జరుపుకునే వారికి ఉచితంగా బట్టలు అందజేస్తామని తెలిపారు.
ఈ క్రమంలో సోమవారం ఒక జంటకు బట్టలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గంగారం గ్రామంలో కొత్త పంచాయతీ సభ్యులు ప్రమాణ స్వీకారం!

- సర్పంచ్‌గా కాకర్ల రేవతి
- ఉపసర్పంచ్‌గా బెజవాడ రాధ

**సత్తుపల్లి, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**




సత్తుపల్లి మండలంలోని గంగారం గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దాసరి మధుమోహన్ రెడ్డి ప్రోత్సాహంతో కాకర్ల రేవతి సర్పంచ్‌గా పోటీ చేసి విజయం సాధించారు.
సోమవారం పంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాకర్ల రేవతి, ఉపసర్పంచ్ బెజవాడ రాధ, మరియు 12 మంది వార్డ్ మెంబర్లకు గ్రామ పంచాయతీ కార్యదర్శి మద్దెల రవి చేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై, కొత్తగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. గ్రామాభివృద్ధి కోసం సమగ్ర ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్ కాకర్ల రేవతి మాట్లాడుతూ, గ్రామ ప్రజల విశ్వాసం మా మీద ఉంది. గ్రామ అభివృద్ధికి అన్ని ప్రయత్నాలు చేస్తాం అని తెలిపారు.



## గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు

- శ్రీ చైతన్య కరికులంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహణ.

**సత్తుపల్లి, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**




జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి విద్యాలయం శ్రీ చైతన్య కరికులం ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించింది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న భారత గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు గణిత ప్రతిజ్ఞతో అసెంబ్లీని ప్రారంభించారు. అనంతరం మాథ్స్ ఫేర్, గణిత రంగవల్లులు, క్విజ్ పోటీలు, గణిత మోడల్ ప్రదర్శనలు వంటి ఆకర్షణీయ కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి పాఠశాల నిర్వహణ అభినందించింది.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ, గణితం దైనందిన జీవితంలో కీలకమైన శాస్త్రమని, విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం గణిత అధ్యాపకులను సత్కరించారు.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డీన్, సి. ఇన్‌చార్జ్, ప్రైమరీ ఇన్‌చార్జ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం

- సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కాప్రా, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గం కప్రా సర్కిల్ మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాప్రా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టాస్కా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు ఎం.వి. రామచంద్రమూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఎమ్మెల్యే, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక గౌరవ సన్మానం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాలనీ అధ్యక్షులు మోర మల్లారెడ్డి, కేఎన్ఎస్‌సిడబ్ల్యుఏ మాజీ అధ్యక్షులు నర్ర సుఖేందర్ రెడ్డి, ప్రధాన సలహాదారు పి. లక్ష్మారెడ్డి, హేమంత్ రెడ్డి, లయన్ పి.వి. రమణ, కేఎన్ఎస్‌సిడబ్ల్యుఏ ఉపాధ్యక్షులు తదితరులు వేదికపైకి ఆహ్వానించబడ్డారు. కేఎన్ఎస్‌సిడబ్ల్యుఏ మరియు కాలనీ ప్రధాన కార్యదర్శి బి. దేవరాజ్ సంఘం చేపడుతున్న కార్యకలాపాలపై సమగ్ర నివేదికను సమర్పించారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమంపై పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం లయన్ అంజయ్య కృతజ్ఞతల తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కేఎన్ఎస్‌సిడబ్ల్యుఏ ఆర్థిక కార్యదర్శి ఎం.ఎన్. కుమార్, ఉపాధ్యక్షులు ఏ. అంజయ్య తదితర సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## సోలిపూర్ గ్రామ పాలనకు నూతన శకం.. సర్పంచ్ సింధుజా రెడ్డికి ఎమ్మెల్యే అభినందనలు

**ఖిల్లా ఘనపూర్,డిసెంబర్(22 తెలంగాణ ముచ్చట్లు):** ఖిల్లా ఘనపూర్ మండలంలోని సోలిపూర్ గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన సింధుజా రెడ్డిని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్ పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. సోలిపూర్ గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.నూతన సర్పంచ్ సింధుజా రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## జయగిరి గ్రామ పంచాయతీలో ప్రమాణ స్వీకార మహోత్సవం

◆సర్పంచ్ గా తాళ్లపల్లి వెంకటేశ్వర్లు.
◆ ఉప సర్పంచ్ గా భూక్యా అరుణ్.



**హసన్ పర్తి,డిసెంబర్ 22( తెలంగాణ ముచ్చట్లు):** హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో డిసెంబర్ 14న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన తాళ్లపల్లి వెంకటేశ్వర్లు సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించారు.ఈ క్రమంలో సోమవారం రోజున స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రవీందర్ సర్పంచ్ గా తాళ్లపల్లి వెంకటేశ్వర్లు ,ఉప సర్పంచ్ గా భూక్య అరుణ్ 10 వార్డుల సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కట్టుబడి ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందజేస్తానని ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని వార్డు సభ్యులు,గ్రామ ప్రజల సహకారంతో ఉత్తమ గ్రామంగా జయగిరిని తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తకొండ సుభాష్,పిట్టల రాజు,పంజాల కుమారస్వామి ,బొజ్జ అశోక్,కొంగంటి మొగిలి,బొజ్జ రాజ్ కుమార్,యాటకాల సుమన్, తాళ్ల పల్లి బాలకృష్ణ,వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పెద్దమందడి గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరు

**పెద్దమందడి,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన సూర్య గంగమ్మ రవి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా సమిష్టిగా పనిచేయాలని ప్రజా ప్రతినిధులకు సూచించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్య గంగమ్మ రవి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వెల్టూర్ నూతన సర్పంచ్ అశోక్ కి శుభాకాంక్షలు తెలిపిన వడ్డె శేఖర్

**పెద్దమందడిడిసెంబర్22 (తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన అశోక్ (చిట్టి) ప్రమాణస్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె శేఖర్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, ప్రజాస్వామ్య విలువలను చాటుతూ వడ్డె శేఖర్ నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వడ్డె శేఖర్ మాట్లాడుతూ..ఎన్నికల్లో గెలుపు-ఓటములు సహజం. కానీ గ్రామ అభివృద్ధే అందరి లక్ష్యం కావాలి. రాజకీయాలకు అతీతంగా వెల్టూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సర్పంచ్ అశోక్‌కు నా పూర్తి సహకారం ఉంటుంది అని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలులో సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. అవసరమైతే ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ముందుండి సహకరిస్తానని తెలిపారు.నూతన సర్పంచ్ అశోక్ (చిట్టి) మాట్లాడుతూ.. తనకు శుభాకాంక్షలు తెలిపిన వడ్డె శేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధికి అందరి సహకారం తీసుకొని ముందుకు సాగుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ పాలకవర్గం ఘన ప్రమాణ స్వీకారం.!

**దమ్మపేట, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గ్రామస్థుల మధ్య కోలాహల వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ సోయం సత్యవతి, ఉపసర్పంచ్ బుద్దుల శ్రీను, వార్డు సభ్యులు బుద్దుల కృష్ణ, సోయం మేరి, సోయం కృష్ణవేణిలతో గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సోయం వీరభద్రం హాజరయ్యారు. అనంతరం మాజీ సర్పంచ్ సోయం రాజుబాబు-రాజేశ్వరి దంపతులతో కలిసి నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులను శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌కు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్, తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలను అందజేశారు. అనంతరం సోయం వీరభద్రం మాట్లాడుతూ, కొమ్ముగూడెం గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పాలకవర్గం సమన్వయంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సూచించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ దమ్మపేట మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కీసరి మల్లికార్జునరావు, ఉకే రాఘవయ్య, నరసింహారావు, జోనుబోయిన సుబ్బారావు, పద్దం రాజ్యలక్ష్మి, సోయం రాముడు, బజారు, సుగ్గుల పుల్లారావు తదితరులు పాల్గొనగా, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి చిత్రపటానికి నివాళులు



**ఏ ఎస్ రావు నగర్, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం -స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం కమలానగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రజాతంత్ర ఉద్యమ సీనియర్ నాయకులు వెంకటయ్య, స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు జంపాల శ్రీమన్నారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన విశేష పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని అన్నారు. గణిత రంగంలో ఆయన కనుగొన్న సూత్రాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలోనే ఆయన చేసిన కృషికి ఫెలోషిప్ ఆఫ్ రాయల్ సొసైటీ అవార్డు లభించిందని గుర్తు చేశారు. జంపాల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, భారతదేశం గణిత శాస్త్రంలో విప్లవాత్మక మార్పులకు కేంద్రంగా నిలిచిందని అన్నారు. సున్నా ఆవిష్కరణతో సమాజంలో విశేషమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఆ పరంపరలోనే బ్రిటిష్ పాలన కాలంలో శ్రీనివాస రామానుజన్ గణిత రంగంలో అపారమైన కృషి చేశారని చెప్పారు. ఆనాటి భారత సమాజంలో ఆయన పరిశోధనలను సమీక్షించే వ్యవస్థ లేకపోవడంతో బ్రిటిష్ గణిత శాస్త్రవేత్తలకు పంపించగా, వారు ఆయన ప్రతిభను గుర్తించి రాయల్ సొసైటీ ఫెలోషిప్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ అనుబంధ గుర్తింపును కల్పించారని తెలిపారు. ఈ కృషి శకుంతలా దేవి వంటి గొప్ప గణిత శాస్త్రవేత్తలు ఎదగడానికి దోహదపడిందని పేర్కొన్నారు.సీనియర్ నాయకులు వెంకటయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి ముందే శ్రీనివాస రామానుజన్ గణిత మేధావిగా ప్రపంచానికి పరిచయమయ్యారని అన్నారు. అదే కాలంలో సి.వి. రామన్ చేసిన పరిశోధనలు నోబెల్ బహుమతికి దారితీసిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని, యువత శాస్త్ర విజ్ఞానంతో కొత్త ఆవిష్కరణలు చేయాలని కోరారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరూ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, ఉదయ భాస్కర్, ఎం. శ్రీనివాసరావు, జి. శ్రీనివాసులు, గౌసియా, జి. శివరామకృష్ణ, వెంకటయ్య శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&అర్డర్






**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22(తెలంగాణ ముచ్చట్లు):** ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,. సీసీటీఎంఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, దయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్ లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లోని వాహనాలను పరిశీంచారు.



## గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

◆ తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22(తెలంగాణ ముచ్చట్లు)**

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆయన సూచించారు. సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంతో పాటు కూసుమంచి మండలంలోని కూసుమంచి, జీళ్లచెరువు, ధర్మ తండా, గోరీలపాడు తండా, గంగబండ తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను అభినందించి, శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## టెక్నాలజీ ఆధారిత 'సిటిజన్–ఫస్ట్' పోలీసింగ్‌లో రాచకొండ కొత్త బెంచ్‌మార్క్

◆ 2025లో సమర్థవంతమైన చట్ట అమలు, నేర నియంత్రణలో గణనీయమైన పురోగతి

**రాచకొండ, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** 2025 ముగింపు దశకు చేరుకున్న నేపథ్యం లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ విడుదల చేసిన వార్షిక నివేదిక, ఆధునిక సాంకేతికతతో కూడిన సిటిజన్-ఫస్ట్ పోలీసింగ్‌లో రాచకొండను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపింది. కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ఈ నివేదిక ప్రజల విశ్వాసం, నేర నియంత్రణ, సమాజ భాగస్వామ్యంతో కూడిన పోలీసింగ్‌ను ప్రతిబింబిస్తోంది.5,122 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దాదాపు 64 లక్షల జనాభాకు సేవలందిస్తున్న రాచకొండ కమిషనరేట్, పట్టణ-సెమీ అర్బన్ ప్రాంతాల్లో కూడా సమర్థవంతమైన మరియు మానవీయ పోలీసింగ్ సాధ్యమని నిరూపించింది. విజిబుల్ ప్రెజెన్స్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీ ఆధారిత చర్యలతో కూడిన విక్యూటి పోలీసింగ్ సూత్రం ఈ ఏడాది కీలక మార్గదర్శకంగా నిలిచింది.ఈ ఏడాది మొత్తం 33,040 కేసులు నమోదు కాగా, 25,643 కేసులు పరిష్కారమై 78 శాతం పరిష్కార రేటు నమోదైంది. 4,121 నాన్‌బెయిలబుల్ వారెంట్ల అమలుతో జీరో-ఎన్ బి డబ్ల్యూ హోదా సాధించారు. కోర్టులలో 31 జీవిత ఖైదులతో సహా మొత్తం 144 శిక్షలు పడగా, ఒకే హత్య కేసులో 17 జీవిత ఖైదులు పడటం ప్రత్యేకంగా నిలిచింది.నేర నివారణలో భాగంగా ఆస్తి నేరాలు దాదాపు 15 శాతం తగ్గాయి. సైకిల్ గస్తీ, కార్ దళాల మోహరింపుతో దృశ్య పోలీసింగ్ ఫలితాలు ఇచ్చింది. ఎన్‌డిపిఎస్ కేసుల్లో రూ. 20.01 కోట్ల విలువైన మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర శిశు అక్రమ రవాణా, అవయవ అక్రమ వాణిజ్య నెట్‌వర్క్‌లను ఛేదించి 16 మంది శిశువులను రక్షించారు.సామాజిక బాధ్యతలో భాగంగా గోల్డెన్ కేర్ (సీనియర్ సిటిజన్లు), బరోసా సెంటర్ (బాధితుల కౌన్సెలింగ్), రౌడీషీటర్లతో సంస్కరణాత్మక కార్యక్రమాలు అమలు చేశారు. మెగా జాబ్ ఫెయిర్ ద్వారా 2,323 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు.భవిష్యత్తులో అధునాతన అనలిటిక్స్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, స్మార్ట్ ఫీల్డ్ ఆపరేషన్ల ద్వారా నేరాల అంచనా, వేగవంతమైన న్యాయం, పారదర్శకతను మరింత పెంచే దిశగా రాచకొండ ముందడుగు వేస్తోంది.నమోదైన కేసుల సంఖ్యకన్నా రక్షించబడిన జీవితాలు, పునరుద్ధరించిన విశ్వాసమే విజయ ప్రమాణం అన్న సందేశాన్ని ఈ నివేదిక బలంగా నొక్కి చెబుతోంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ఎమ్మెల్యే కడియం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## తాటికాయల ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ

**ధర్మసాగర్,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):** మండలంలోని తాటికాయల గ్రామాన్ని స్థాని క ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్య సహకారంతో రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని తాటికాయల ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ తెలిపారు.సోమవారం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రజల సహకారంతో పనిచేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, వార్డు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని ఉపసర్పంచ్ శివకృష్ణ పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ కుమార్, వార్డు సభ్యులు పెసరు స్వామి, దువ్వల సుమన్,పిట్టల బిట్టు,పెసరు కృష్ణవేణి,బొల్లెపాక అనిత సంపత్, పట్ల యాదమ్మ రాంచందర్, పట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెపాక నగేష్, పట్ల శ్రీనివాస్, నల్ల రమేష్, పట్ల రాజమౌళి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

- ఆర్. పెద్ద శ్రీనివాస్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు



**పెద్దమందడి,డిసెంబర్22 (తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అశోక్ (చిట్టి) మరియు ఉప సర్పంచ్ బోయిని పద్మలను పెద్దమందడి టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్. పెద్ద శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరినీ శాలువాలతో సత్కరించి గ్రామ పాలన బాధ్యతలను ప్రజల ఆశలకు అనుగుణంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆర్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాభివృద్ధిలో సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ బోయిని పద్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. వెల్టూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు టీడీపీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

నూతన సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ బోయిని పద్మ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని సమిష్టిగా పని చేస్తామని తెలిపారు.



# ఉపసర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్

**ధర్మసాగర్,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):** తాటికాయల గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణతో పాటు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజలిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని నాయకులు సూచించారు.ఈ సందర్భంగా భాస్క రవీందర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని, పంచాయతీ పాలకవర్గానికి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.సన్మాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణతో పాటు వార్డు సభ్యులు పెసరు స్వామి, దువ్వల సుమన్,పిట్టల బిట్టు,పెసరు కృష్ణవేణి, బొల్లెపాక అనిత సంపత్, పట్ల యాదమ్మ రాంచందర్, పట్ల రమేష్ పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# అల్టిట్యూడ్ హై స్కూల్‌లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు

**ఎల్కతుర్తి, డిసెంబర్ 22: (తెలంగాణ ముచ్చట్లు)** సెయింట్ థామస్ హై స్కూల్‌లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆటపాటలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ మేధస్సు, నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.




ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవితం, ఆయన సాధించిన ఘనతలు, కష్టపడి చదివి ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. రామానుజన్ జీవితం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, సరిత, ఆశా బేగం, సురేష్, కృష్ణ, కిషోర్, సరిత, కవిత, అనుష తదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గొల్లకృష్ణపల్లిలో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకారం

**వేలేరు, 22 డిసెంబర్ (తెలంగాణ ముచ్చట్లు-):** వేలేరు మండలం గొల్లకృష్ణపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బత్తుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ జుర్రు అఖిలతో పాటు వార్డు మెంబర్లు అందరూ వేలేరు తహసీల్దార్ కోమి నేతృత్వంలో తమ పదవులకు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# పీచర గ్రామ సర్పంచ్‌గా మరిజె అనిత నర్సింహారావు పదవీ బాధ్యతల స్వీకరణ




**వేలేరు, 22డిసెంబర్ (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం పీచర గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన పీచర గ్రామ నూతన సర్పంచ్ మరిజె అనిత-నర్సింహారావు సోమవారం అధికారికంగా తమ పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన నాయకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలందరి సహకారంతో పీచర గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ మరిజె అనిత-నర్సింహారావు తెలిపారు.

# వివాహేతర సంబంధమే హత్యకు కారణం

- భార్యతో సహా ముగ్గురు నిందితుల అరెస్ట్
- మేడిపల్లి పోలీసుల సంచలన కేసు ఛేదింపు




**బోడుప్పల్, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు భార్య చేతిలో భర్త హత్యకు సంబంధించిన సంచలన కేసును విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో మృతుడి భార్యతో సహా ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.బోడుప్పల్ ఈస్ట్ బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న వి.జె. అశోక్ (45), శ్రీనిధి యూనివర్సిటీలో లాజిస్టిక్ మేనేజర్‌గా పనిచేస్తుండగా, డిసెంబర్ 11న తన ఇంట్లోనే హత్యకు గురయ్యాడు. డిసెంబర్ 12న మృతుడి భార్య జె. పూర్ణిమ ఫిర్యాదు చేస్తూ, తన భర్త బాత్రూమ్‌లో అపస్మారక స్థితిలో కనిపించాడని, మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మృతిగా ప్రకటించినట్లు పేర్కొంది. మొదట ఎలాంటి అనుమానాలు లేకపోయినా, మృతదేహంపై చెంప, మెడపై గాయాలు గుర్తించడంతో పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టారు.సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల పరిశీలనలో పూర్ణిమకు అదే కాలనీలో నివసించే పలేటి మహేష్‌తో వివాహేతర సంబంధం ఉన్నట్లు తేలింది. ఈ విషయం మృతుడికి తెలియడంతో భార్యను ప్రశ్నించడం, వేధించడం ప్రారంభించాడని పోలీసులు తెలిపారు. ఇదే హత్యకు కారణంగా మారినట్లు విచారణలో వెల్లడైంది. పోలీసుల కథనం ప్రకారం, డిసెంబర్ 11న సాయంత్రం మృతుడు ఇంటికి వచ్చిన వెంటనే మహేష్ (ఏ2) మరియు సాయి కుమార్ (ఏ3) అతడిని పట్టుకోగా, పూర్ణిమ (ఏ1) కాళ్లు పట్టుకుంది. అనంతరం మూడు చున్నీలతో గొంతు నులిమి హత్య చేశారు. హత్య అనంతరం గుండెపోటుతో మృతి చెందినట్లు నమ్మించేందుకు మృతుడి దుస్తులు మార్చి, ఆధారాలను నాశనం చేసినట్లు తెలిపారు.నిందితుల వద్ద నుంచి ఐఫోన్ 15 మొబైల్ ఫోన్, రక్తపు మరకలున్న చున్నీలు, దుస్తులు, మృతుడి పగిలిన పళ్ళు, నేరానికి సంబంధించిన ఫోటోలు-వీడియోల తో కూడిన పెన్ డ్రైవ్, ప్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.నిందితులందరినీ అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు. ఫోరెన్సిక్ మరియు శాస్త్రీయ ఆధారాలతో కేసును మరింత బలోపేతం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .ఈ కేసును రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ఐపీఎస్ నాయకత్వంలో, మల్కాజిగిరి జోన్ డీసీపీ సిహెచ్. శ్రీధర్ ఐపీఎస్, ఏసీపీ ఎస్. చక్రపాణి పర్యవేక్షణలో, మేడిపల్లి ఎస్హెచ్ఓ ఆర్. గోవింద రెడ్డితో పాటు పోలీస్ బృందం విజయవంతంగా ఛేదించింది.




# వేలేరు సర్పంచ్‌గా బిల్లా యాదగిరి ప్రమాణ స్వీకారం

**వేలేరు, 22 డిసెంబర్ (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బిల్లా యాదగిరి, ఉపసర్పంచ్ శ్రీకర్‌తో పాటు వార్డు మెంబర్లు అందరూ వేలేరు తహసీల్దార్ కోమి నేతృత్వంలో తమ పదవులకు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# మరోమారు మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

- జర్నలిస్టుల హక్కులకు కార్యాచరణ రూపం...
- 48 గంటల్లోనే అక్రిడిటేషన్లపై జీవో జారీ

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)** మాట ఇచ్చిన వెంటనే కార్యాచరణకు దిగడం, ప్రకటించిన హామీని ఆలస్యం లేకుండా అమలు చేయడం ఇదే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలనా శైలి అని మరోమారు రుజువైంది. టి డబ్ల్యూ జె ఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ వేదికగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పొందేందుకు అవసరమైన విధివిధానాలపై పది రోజుల్లో జీవో జారీ చేస్తాం అని ప్రకటించిన మంత్రి ఆ మాటకు మరింత విలువ చేకూర్చుతూ 48 గంటలు గడవక ముందే జీవోను విడుదల చేయించారు. ఈ వేగవంతమైన నిర్ణయం జర్నలిస్టుల హక్కుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు, మీడియాపై ఉన్న గౌరవానికి స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ అంశానికి స్పష్టత రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ మాటలకే పరిమితం కాకుండా విధానాలుగా మారడంపై జర్నలిస్టు సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట-చర్య మధ్య అంతరం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్న మంత్రి తీరు ప్రశంసనీయం. ఇది జర్నలిస్టుల భవిష్యత్తుకు భరోసా" అని వారు వ్యాఖ్యానించారు. మీడియా సంక్షేమాన్ని పాలనా అజెండాలో ముందువరుసలో ఉంచుతూ, సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ నిర్ణయంతో మరోమారు జర్నలిస్టుల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు.



# శాలపల్లి సర్పంచ్ గా కూరపాటి అశోక్ ప్రమాణ స్వీకారం

**వేలేరు, 22 డిసెంబర్ (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం శాలపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కూరపాటి అశోక్ ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్ తో పాటు వార్డు మెంబర్లు అందరూ తమ పదవులకు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూరపాటి అశోక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో దృష్టి పెట్టాలని తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# నాగులవంచ గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

◆ అంబటి

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో నాగులవంచ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం నాగులవంచ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి అఖండ మెజారిటీతో సర్పంచ్‌గా నారగాని రాంబాయిని గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి చిరంజీవి సర్పంచ్ నారగాని రాంబాయి, ఉప సర్పంచ్ అంబటి శరత్‌తో పాటు 11 మంది వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచ్ నారగాని రాంబాయి- శ్రీనివాసరావు దంపతులు ఉప సర్పంచ్ అంబటి శరత్ మరియు పాలకవర్గ సభ్యులు గువ్వల వీరయ్య, కంభం సునీత, చెట్టిపోగు నరేష్, బైరు రేణుక, గంధం ఇందిర, అనగాని జానకమ్మ, కాసాని బాలకుమార్, అన్నేపోగు రవి, మాగం వెంకటేశ్వరరావు, గురిజాల జయకుమార్, షేక్ ఖాసీం బీ లను గ్రామస్తులు, ప్రముఖులు శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు కంభం వీరభద్రం, ఆలస్యం నాగమణి, నాయకులు మడుపల్లి భాస్కర్, ఆలస్యం బసవయ్య, వెచ్చ మంగపతిరావు, ముత్తినేని వెంకటేశ్వరాలు, కొమ్మినేని వెంకటేశ్వరాలు, సిలివేరు సైదులు, బొర్రా ప్రసాద్, సామినేని అప్పారావు, వంకాయలపాటి సత్యనారాయణ, యరదేశి వినోదా, ఇమ్మడి కాశయ్య, వంకాయలపాటి లచ్చయ్య, ఆలస్యం రవి, గుడిపూడి మాధవరావు, ఏటుకూరి రవి, పసుపులేటి శ్రీనివాసరావు, తేలుకుంట్ల శ్రీనివాసరావు, డాక్టర్ నారగాని రాంప్రసాద్, గుడిపూడి తాజ్జుద్దీన్ బాబా, బైరబోయిన హనుమంతురావు ,ప్రభుత్వ అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజునే ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేసిన గోవిందాపురం ఏ కాంగ్రెస్ పార్టీ

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)



గోవిందాపురం ఏ గ్రామంలో గ్రామ సర్పంచిగా ఇస్రం కరుణ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ లబ్ధిదారులకు అందజేసినారు. గోవిందాపురం ఏ గ్రామంలో బొబ్బిళ్ళ చుక్కమ్మకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును సర్పంచి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. మొదటి రోజునే సంక్షేమ కార్యక్రమం చేయటం ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు . లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డెబోయిన ఉపేంద్ర వార్డు నెంబర్లు గండమాల రాయప్ప వడ్డెబోయిన సతీష్ వినోద్ మిగిలిన వార్డు నెంబర్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కావూరి జనార్దన్ రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు

# కిలారు మనోహర్ ని సన్మానించిన డిసిసి అధ్యక్షులు నూతి

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)



చింతకాని మండల కేంద్రంలో ని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ.సోమవారం సాయంత్రం చింతకాని లోని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు నివాసంలో డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మరియు మాజీ డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మనోహర్ బాబు ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎన్నికల సరళి గురించి అడిగి తెలుసుకున్నారు. మనోహర్ బాబు పాలక వర్గ సభ్యులను పరిచయం చేసుకొని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు,కిలారు జగన్మోహనరావు,గాంధీనగర్ సర్పంచ్ వర్సు వీరభద్రం,కూరపాటి రాము వార్డు సభ్యులు వేముల కొండలరావు,కిలారు బాబూరావు,కోల ఉమారాణి,రహమతుల్లా,లక్ష్మణ్,షంషుద్దీన్,టీడీపీ జానిమియా,నాగరాజు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార వేడుకలు

ఎల్కతుర్తి. డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)




ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్, ఎల్కతుర్తి, సూరారం, వల్లభాపూర్, వీరనారాయణపూర్, ఇంద్రనగర్, దామెర, చింతలపల్లి, తిమ్మాపూర్, జిలుగుల, పెంచికలపేట్ తదితర గ్రామాల్లో గ్రామపంచాయతీ ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించడంతో గ్రామాల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. ఎన్నికల అనంతరం కొంతకాలంగా నిర్వీర్యంగా ఉన్న గ్రామపంచాయతీలు మళ్లీ చైతన్యవంతమయ్యాయి. డప్పులు, బాణాసంచా, పూలతోరణాలతో గ్రామస్తులు ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించగా, పలుచోట్ల మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామాలన్నీ పండుగ వాతావరణంతో కళకళలాడాయి. ప్రమాణ స్వీకార అనంతరం మాట్లాడిన సర్పంచులు, ఉప సర్పంచులు గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పాఠశాలలు, అంగన్వాడీలు, విద్యా-ఆరోగ్య సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో సమర్థవంతమైన పాలన అందించి, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# డిసెంబర్ 24న జాబ్ మేళా నిర్వహణ

◆ జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ -22(తెలంగాణ ముచ్చట్లు):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం భారత్ హ్యుందాయ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు డిసెంబర్ 24న బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న టిటిడిసి భవనంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం, మధిర లలో పనిచేసే విధంగా ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్, సర్వీస్ అడ్వైజర్, షోరూం సేల్స్ కన్సల్టెంట్స్, అకౌంట్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, సిఆర్ఈ., సేల్స్ టీం లీడర్స్, సేల్స్ మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత గల 24 నుండి 35 వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి 12 వేల నుండి 25 వేల వరకు వేతనం, ఇన్సెంటివ్ ఉంటుందని అన్నారు.

విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 7036902902 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





# జెడ్పిహెచ్ఎస్ (బాయ్స్) ధర్మసాగర్‌లో గణిత దినోత్సవ వేడుకలు

**ధర్మసాగర్,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):** జెడ్పిహెచ్ఎస్ (బాయ్స్) ధర్మసాగర్‌లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ప్రాజెక్టులు మరియు చార్టుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ గణిత నమూనాలు, చార్టులు, వర్కింగ్ మోడళ్లు అందరి ప్రశంసలు పొందాయి.

ఈ కార్యక్రమాన్ని గణిత ఉపాధ్యాయురాలు కిరణ్మయి సమర్థవంతంగా సమన్వయం చేశారు. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే విధంగా ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ప్రధానోపన్యాసాన్ని ప్రధానోపాధ్యాయులు కె.బి. ధర్మప్రకాశ్ అందిస్తూ, గణిత శాస్త్రం దైనందిన జీవితంలో ఉన్న ప్రాధాన్యతను వివరించి, విద్యార్థులు తార్కిక ఆలోచన అలవర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కవిత, రాజమ్మ, పద్మజ, రామకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు.

# లక్ష్యం వైపు సాగుతున్న సాహస చక్రాలు

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు)

**అల్-ఫలా చిన్నారుల అద్భుత ప్రయాణం!**




అలుపెరగని ఆశయానికి పట్టుదల తోడైతే, సామాన్యమైన సైకిల్ చక్రాలు కూడా జైత్రయాత్రకు రథచక్రాలై సాగుతాయని నిరూపిస్తున్నారు అల్‌ఫలా విద్యాకుసుమాలు. తరగతి గదిలో అక్షరాలతో విన్యాసాలు చేయడమే కాదు, మైదానంలో గాలితో పోటీ పడుతూ 'సైకిల్ పోలో' క్రీడలో అద్భుతాలు సృష్టించడం వీరికే చెల్లింది.

తెలంగాణ ఖ్యాతిని జాతీయ వేదికపై చాటేందుకు, ముచ్చటగా మూడోసారి సమరానికి సిద్ధమైన ఈ యువ కిశోరాల ప్రయాణం.. చెమట చిందించే ప్రతి శ్రామికుడికి ఒక పాఠం, గెలవాలనుకునే ప్రతి హృదయానికి ఒక స్ఫూర్తి. వీరి సంకల్పం హిమాలయమంత ఎత్తుకు ఎదగాలని, వీరి కీర్తి దశదిశలా పరిమళించాలని ఆకాంక్షిస్తూ..

జీవితం అంటే కేవలం తరగతి గది నాలుగు గోడల మధ్య నేర్చుకునే పాఠం మాత్రమే కాదు.. మైదానంలో పారే చెమట చుక్కలు, గుండెల్లో నిండిన గెలుపు ఆకాంక్ష అని నిరూపిస్తున్నారు అల్‌ఫలా హై స్కూల్ విద్యార్థులు.

**సాధారణ సైకిల్.. అసాధారణ కల!**

ఒక సామాన్యమైన సైకిల్‌పై కూర్చుని, చేతిలో పోలో స్టిక్ పట్టుకుని, గాలిని చీల్చుకుంటూ వారు దూసుకుపోతుంటే.. అది కేవలం ఆటలా అనిపించదు; ఒక యుద్ధంలా కనిపిస్తుంది. తమ పరిమితులను అధిగమించి, శ్రమను ఓర్చి, ఏకాగ్రతను ఆయుధంగా మార్చుకున్న ఈ విద్యార్థులు ఈరోజు తెలంగాణ గడ్డ గర్వపడేలా చేశారు.

**మూడు అడుగులు.. జాతీయ శిఖరాల వైపు!**

వరుసగా మూడోసారి జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం అంటే అది సాధారణ విషయం కాదు. అది వారి నిరంతర సాధనకు, పట్టుదలకు నిలువెత్తు సాక్ష్యం. బీహార్‌లో జరగబోయే నేషనల్ సైకిల్ పోలో ఛాంపియన్‌షిప్ వేదికపై ఈ చిన్నారులు తొక్కుతున్న సైకిల్ చక్రాలు, రేపటి తరం క్రీడాకారులకు కొత్త బాటలు వేయనున్నాయి.

**ప్రోత్సాహమే వారి బలం:**

ఈ విజయ ప్రస్థానంలో అండగా నిలిచిన అల్‌ఫలా యాజమాన్యం మరియు ISSS ప్రతినిధుల కృషి వెలకట్టలేనిది. "పిల్లల కలలకు రెక్కలు తొడిగితే, వారు ఆకాశమంత ఎత్తుకు ఎగురుతారు" అని వీరు నిరూపించారు. వారి అండదండలతో, క్రమశిక్షణతో కూడిన శిక్షణను పొంది ఈ విద్యార్థులు నేడు దేశం చూపు తమవైపు తిప్పుకునేలా చేస్తున్నారు.

**ముగింపు:**

"ఆటలో వేగం.. ఆశలో బలం" అన్నట్లుగా సాగుతున్న వీరి ప్రయాణం అద్భుతం. చేతిలో ఉన్న స్టిక్‌తో బంతిని కొట్టడమే కాదు, తమ దారిలో ఎదురయ్యే అడ్డంకులను కూడా దాటుకుంటూ ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ముద్దుబిడ్డలారా.. మీ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని, బీహార్ గడ్డపై మన జెండాను రెపరెపలాడించాలని ఆశిద్దాం.

**ఆల్ ది బెస్ట్, అల్-ఫలా టీమ్! మీ విజయం పదిమందికి స్ఫూర్తి కావాలి!**

# అభివృద్ధి,శుభ్రత,విద్య,ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

◆ వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు.
◆ నాగారం సర్పంచ్ లావణ్య ప్రమాణస్వీకారం



హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎన్నికైన సందరాజు లావణ్య సంతోష్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల చేత అధికారులు ప్రమాణస్వీకారం చేయించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్న పేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి,ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ పనిచేయాలని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి,శుభ్రత,విద్య,ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.అలాగే ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.గ్రామంలో ప్రధాన సమస్య అయిన కోతులు సర్పంచ్ అయిన మరుసటి రోజున కొండెంగను తెప్పించి కోతులను పట్టించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారని అలాగే గ్రామంలో రోడ్లు డ్రైనేజీల సమస్యలు అన్నింటినీ పూర్తి చేస్తానని సర్పంచ్ లావణ్య గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ చర్యలు తీసుకోవాలి

◆ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నాయకులు

మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలో ఎన్నికైన నూతన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరి ప్రసాద్ జిల్లా కమిటీ సభ్యులను అదనపు కలెక్టర్‌కు పరిచయం చేశారు.ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పబ్బు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల కోసం పని చేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాణావత్ రవి నాయక్ మాట్లాడుతూ, ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్లు, విద్య, ఆరోగ్య భద్రత, రిటైర్మెంట్ ఫండ్స్ వంటి కనీస సౌకర్యాల కల్పన కోసం వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఇందుకు జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మహిళా జర్నలిస్టులు రక్షణ సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారికి తగిన భద్రతా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మడి రోజారాణి కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు సబ్బ రాజేందర్, బాలు, జిల్లా కమిటీ సభ్యులు పాండు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, సింగం రాజు, రజనీకాంత్, నరేందర్, రాంబాబు, సత్యనారాయణ, సుధాకర్, మధు యాదవ్, మహేందర్, నర్సింహా, మహమ్మద్ సాహెబ్, విష్ణు, అరుణ్ కుమార్, చైతన్య రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## నూతన సర్పంచులను ప్రమాణ స్వీకారం సన్మానించి గ్రామ ప్రజలు

**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల జిల్లా**

రాజోలి మండల కేంద్రంలో గ్రామ ప్రజలు మరియు గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి ఉప్ప సర్పంచ్ సంధ్య శ్రీరామ్ రెడ్డి వార్డు సభ్యులను సన్మానించి, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మరియు ఉప సర్పంచ్ సంధ్య శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పారదర్శక పాలన అందించాలని నూతన ప్రజాప్రతినిధులకు సూచించారు. గ్రామ సంక్షేమం కోసం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేసి రాజోలి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మరియు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ -22 (తెలంగాణ ముచ్చట్లు)**



ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

ప్రభుత్వ బీసీ సడ్డీ సర్కిల్ నందు గ్రూప్ ఉద్యోగాలకు శిక్షణను తీసుకొని పోటీ పరీక్షలలో ప్రతిభ కనబర్చి మెరుగైన ర్యాంకులతో గ్రూప్ 3, గ్రూప్ 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ కు పూలమొక్కలను అందించి మర్యాదపూర్వకంగా కలిసారు. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమకం అయిన వారిని కలెక్టర్ అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్ లో ఉత్తమైన శిక్షణ తీసుకొని దానికి పట్టుదల జోడించి చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించడం గర్వకారణం అని అన్నారు. ఉద్యోగం సాధించమని ఇక్కడితో ఆపకుండా ఉన్నత స్థానాలకు చేరుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం దృష్టి పెట్టాలని అన్నారు.

మనకు సమాజం నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానినీ సాధించే దిశగా కృషి చేయడం వలనే మెరుగైన ఫలితాలు సాధిస్తామన్నారు.

అనంతరం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వారిని కలువా కప్పి సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కమ్మరిపేట సర్పంచ్ గా జోడుముంతల కిరణ్ ప్రమాణ స్వీకారం

**వేలేరు, 22 డిసెంబర్ (తెలంగాణ ముచ్చట్లు):**



వేలేరు మండలం కమ్మరిపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జోడుముంతల కిరణ్ ఉపసర్పంచ్ చిలుపురి సత్యనారాయణ తో పాటు వార్డు మెంబర్లు అందరూ తమ పదవులకు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ జోడుముంతల కిరణ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ద్రుష్టి పెట్టాలని తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీలు

**సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి**

**నాగారం, డిసెంబర్ 22 (తెలంగాణ ముచ్చట్లు):**




జిహెచ్ఎంసి నాగారం డివిజన్ సర్కిల్ పరిధిలోని నాగారం సెరినిటీ మోడల్ హైస్కూల్లో మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ, మ్యాథ్స్ చాంపియన్ షిప్ వంటి పోటీలు విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న జ్ఞానం, సృజనాత్మకతను వెలికి తీస్తాయని, వారిలో కొత్త ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించిన గణిత ఉపాధ్యాయుడు ఉపేంద్ర రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.సహకరించిన ఇన్నయ్య, ప్రణీత్‌లను సత్కరించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.తదనంతరం గణిత ఉపాధ్యాయుడు ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఐపీఎల్ క్రికెట్ తరహాలో విద్యార్థులను 10 జట్లుగా విభజించి (మ్యాథ్స్ స్నైపర్స్, మ్యాథ్స్ పైరేట్స్, మ్యాథ్స్ వారియర్స్, మ్యాథ్స్ డిఫెండర్స్, మ్యాథ్స్ మేట్స్, మ్యాథ్స్ టైటాన్స్, యూనిక్ మ్యాథర్స్, మ్యాథ్స్ చాలెంజర్స్, మ్యాథ్స్ సూపర్ కింగ్స్, మ్యాథ్స్ మెజీషియన్స్) డిసెంబర్ 7 నుండి డిసెంబర్ 20 వరకు రోజుకు మూడు పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలు హోరాహోరీ గా, ఉత్సాహభరితంగా సాగాయన్నారు.ఫైనల్ మ్యాచ్‌లో మ్యాథ్స్ డిఫెండర్స్ జట్టును ఓడించి యూనిక్ మ్యాథర్స్ జట్టు అత్యున్నత ప్రతిభను కనబరిచి 2025-26 మ్యాథ్స్ చాంపియన్ షిప్ విజేతగా నిలిచింది.అదే విధంగా ఈ ఏడాది ఇంగ్లీష్ చాంపియన్ షిప్ పోటీలు ఆగస్టు 4 నుండి డిసెంబర్ 10 వరకు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులను 8 జట్లుగా (ఇంగ్లీష్ ఇన్వెస్టిగేటర్స్, ఇంగ్లీష్ గ్లాడియేటర్స్, ఇంగ్లీష్ ఆర్చర్స్, ఇంగ్లీష్ కమాండర్స్, ఇంగ్లీష్ స్పార్టన్స్, ఇంగ్లీష్ వారియర్స్, ఇంగ్లీష్ నైట్స్, ఇంగ్లీష్ లాన్సర్స్) విభజించి పోటీలు నిర్వహించగా, ఫైనల్‌లో ఇంగ్లీష్ గ్లాడియేటర్స్‌పై ఇంగ్లీష్ ఇన్వెస్టిగేటర్స్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.బహుమతి ప్రదానోత్సవంలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత హృదయపూర్వకంగా అభినందించారు.



## వెల్టూర్ నూతన సర్పంచ్ అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపిన డీఎస్ మహేష్

**పెద్దమందడి,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి మండలంలోని వెల్టూర్ గ్రామానికి నూతన సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన అశోక్‌ను, ఉప సర్పంచ్ బోయిని పద్మ ను డీఎస్ మహేష్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అశోక్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల విశ్వాసంతో సర్పంచ్‌గా ఎన్నికైన అశోక్ గ్రామ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సమర్థంగా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రగతికి అందరూ కలిసి సహకరించాలని డీఎస్ మహేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సర్పంచ్‌కు అభినందనలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి అశోక్ అంకితభావంతో పని చేస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## మోజర్ల గ్రామ నూతన సర్పంచ్ గా చంద్రశేఖర్ ప్రమాణస్వీకారం

**పెద్దమందడి,డిసెంబర్22 (తెలంగాణ ముచ్చట్లు):**



పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ నూతన సర్పంచ్‌గా చంద్రశేఖర్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణా రెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ చంద్రశేఖర్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులను అతిథులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. మోజర్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.నూతన సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మణిగిల్ల నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం

**పెద్దమందడి,డిసెంబర్22(తెలంగాణ ముచ్చట్లు):**





పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామ నూతన సర్పంచ్‌గా పలుస శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్‌గా గణేష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని సూచించారు.మణిగిల్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.నూతన సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గణేష్ కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ముప్పూరి చెన్నయ్య, వనపర్తి టౌన్ మాజీ అధ్యక్షుడు బుచ్చి రాము, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా నాగిలిగుండ, నేరడ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్22 (తెలంగాణ ముచ్చట్లు):**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగిలిగొండ, నేరడ గ్రామ నూతన సర్పంచ్‌గా వేపూరి పద్మ, ఉప సర్పంచ్ చాట్ల శ్యామల, నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ, ఉప సర్పంచ్ కోట ముత్తయ్య ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని సూచించారు.

నాగిలిగొండ, నేరడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నూతన సర్పంచ్ వేపూరి పద్మ, ఉప సర్పంచ్ చాట్ల శ్యామల, సర్పంచ్ దూసర నేతాజీ, ఉప సర్పంచ్ కోటా ముత్తయ్య మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.PRAMOD KUMAR, B258, Phase1, Vanasthalipuram, Hyderabad70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor: N.Ramakrishna Reddy, email: citytimestd@gmail.com, RNI: APTEL/2001/5896